పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

పీహెచ్‌సీ వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 6 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె నల్లగొండ మండలంలోని రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో రిజిస్టర్లు, సౌకర్యాలను పరిశీలించారు. ప్రస్తుత ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. ఓపీని పెంచాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. పీహెచ్‌సీలో స్టాఫ్‌నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ లేక పోవడంతో ఇబ్బందిగా ఉందని ఆయా పోస్టులను భర్తీ చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ తక్షణమే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.

మిషన్ భగీరథ నీటిని వృథా చేయవద్దు : ఏఈ

మర్రిగూడ, ఫిబ్రవరి 6 : ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్న మిషన్‌భగీరథ నీటిని వృథా చేయవద్దని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఓ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం మండలంలోని కమ్మగూడెం, వెంకేపల్లి, వెంకేపల్లి తండాలో నీటి పొదుపుపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దటి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వాటర్ లైన్‌మెన్లు ఉన్నారు.

ప్రకటన

నా క్లయింట్ కూతురు అరుణ, భర్త: నమోద్ రెడ్డి కూతురు, వయస్సు: 58 సం., వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 6-2-1360, విద్యుత్ నగర్, నల్గొండ టౌన్ మరియు జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా!, నేను విక్రయ కొనుగోలు చేసినటువంటి ప్లాట్ యొక్క దస్తావేజు నెం. 1745/2002, SRO-Nalgonda & దస్తావేజు నెం. 1746/2002, dated: 18-03-2002, SRO-Nalgonda ద్వారా కొనుగోలు చేసినాను. దానియొక్క ఒరిజినల్ లింక్ విక్రయ ఏజిపిఏ దస్తావేజు నెం. 730/2002, తేదీ: 01-02-2002, విక్రయ దస్తావేజు నెం. 8113/1988, తేదీ. 02-11-1988 SRO - నల్గొండ, మా ఇంటి నుండి వి.టి కాలనీ వైపు వెళ్ళుచుండగా మార్గ మధ్య లో పోయినవి. కావున ఇట్టి విషయము నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇచ్చినాము. సదరు ఆస్తి యొక్క వివరములు ప్లాట్ నెం. 25, సర్వే నెం. 1513, విస్తీర్ణం 96.00 చదరపు గజాలు 80.26 చదరపు మీటర్లు, వార్డ్ నెం.6, బ్లాక్ నెం.2, విద్యుత్ కాలనీ, క్లబ్ ఏరియా, పానగల్, నల్గొండ టౌన్ & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: కొన్నవారి ప్లాట్, దక్షిణం: 20 ఫీట్లు రోడ్, తూర్పు: 20 ఫీట్లరోడ్, పడమర: ఇతరుల ప్లాట్, మరియు ప్లాట్ సర్వే నెం. 1513, విస్తీర్ణం 144.00 చదరపు గజాలు 120.40 చదరపు మీటర్లు, వార్డ్ నెం.6, బ్లాక్ నెం.2, విద్యుత్ కాలనీ, నల్గొండ క్లబ్ ఏరియా, పానగల్ ఏరియా, నల్గొండ టౌన్ & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: యేళ్ళ రెడ్డి గారి ప్లాట్ సర్వే నెం.1513, దక్షిణం: కొన్నవారి ప్లాట్, తూర్పు: 20 ఫీట్లరోడ్, పడమర: ఇతరుల ప్లాట్, సర్వే నెం.1513 ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లయింటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరమున్నచో తగిన ఆధారములతో (5) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

నల్గొండ, తేది. 06-02-2025

సం/- నాంపల్లిచంద్రశేఖర్ న్యాయవాది & నోటరీ, ఇ. నం. 6-2-439/1, శ్రీనగర్ కాలనీ, నల్గొండ-508001. తెలంగాణ సెల్ : 9440422393

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE, R.R. DISTRICT : AT : L.B. NAGAR
I.A.No. 1040 of 2024
in
O.S.No. 1372 of 2018

Between:
E.Sunitha & others ...Petitioners/Plaintiffs
AND
E.Rama Chander ...Respondent/Defendant
E.Raghuram & others
...Respondents/Proposed Def. No. 2 to 8

To
R-2. Endravath Raghuram, S/o. Laxman, R/o. H.No. 1-53, Pandarigudu Thanda, Neredugommu Mandal, Nalgonda District-508 248.
R-3. Pathlavath Surya, S/o. Pathlavath Chandriya
R-4. Indravath Takur Charan, S/o. Indravath Ramchander
R-5. Indravath Ram Charan, S/o. Indravath Ramchander
R-6. Indravath Ram Chandru, S/o. Takriya
R-7. Indravath Bikitha, D/o. Ram Chand
No. 4, 5 & 7 being Minors, Rep. by their Mother Indravath Sridevi
R-8. Indravath Sridevi, W/o. Indravath Ramchander
No. 3 to 8 are R/o. H.No. 1-00, Pandarigudu Thanda, Neredugommu Mandal, Nalgonda District-508 248.

Take notice that the Petitioner/Plaintiff herein filed an Interlocutory Application vide I.A.No. 1040 of 2024 seeking to permit the petitioners herein to implead the respondents/proposed defendants No. 2 to 8 as defendants No. 2 to 8 in O.S.No. 1372 of 2024 by making consequential amendments in the main plaint wherever necessary. The above case is posted on 24-02-2025 at 10.30 A.M. for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

// BY ORDER OF THE COURT //
G.USHA RANI, Advocate
G-8, CSR Estates, Plot No. 42, HUDA Complex, Saroornagar, R.R. District.
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE, R.R. DISTRICT : AT : L.B. NAGAR
I.A.No. 1039 of 2024
in
O.S.No. 1372 of 2018

Between:
E.Sunitha & others ...Petitioners/Plaintiffs
AND
E.Rama Chander ...Respondent/Defendant
E.Raghuram & others
...Respondents/Proposed Def. No. 2 to 8

To
R-2. Endravath Raghuram, S/o. Laxman, R/o. H.No. 1-53, Pandarigudu Thanda, Neredugommu Mandal, Nalgonda District-508 248.
R-3. Pathlavath Surya, S/o. Pathlavath Chandriya
R-4. Indravath Takur Charan, S/o. Indravath Ramchander
R-5. Indravath Ram Charan, S/o. Indravath Ramchander
R-6. Indravath Ram Chandru, S/o. Takriya
R-7. Indravath Bikitha, D/o. Ram Chand
No. 4, 5 & 7 being Minors, Rep. by their Mother Indravath Sridevi.
R-8. Indravath Sridevi, W/o. Indravath Ramchander
No. 3 to 8 are R/o. H.No. 1-00, Pandarigudu Thanda, Neredugommu Mandal, Nalgonda District-508 248.

Take notice that the Petitioner/Plaintiff herein filed an Interlocutory Application vide I.A.No. 1039 of 2024 seeking to permit the petitioner herein to amend the above suit vide O.S.No. 155 of 2024. The above case is posted on 24-02-2025 at 10.30 A.M. for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

// BY ORDER OF THE COURT //
G.USHA RANI, Advocate
G-8, CSR Estates, Plot No. 42, HUDA Complex, Saroornagar, R.R. District.
Counsel for Plaintiff

క్రీడలతో స్నేహభావం

● ఎస్పీ శరత్ చంద్రపవార్
● జిల్లా వ్యాప్తంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

హాలియాలో కబడ్డీ పోటీలను ప్రారంభించి యువకులతో కలిసి ఆడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

హాలియా, ఫిబ్రవరి 6 : కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల వల్ల గ్రామీణ యువత పోలీసులకు మధ్య స్నేహభావం పెరుగుతుందని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్, యువ తేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను గురువారం హాలియాలో ఎస్పీ ప్రారంభించారు. ఎస్పీ కూడా యువతతో కలిసి కబడ్డీ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మంచి మార్గంలో పయనించి సమాజానికి దోహద పడాలన్నారు. కబడ్డీ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 370 టీమ్‌లు పాల్గొంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు, హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐలు గోపాల్‌రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని ఏవీఎం స్కూల్ గ్రౌండ్‌లో గురువారం యువతకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఎస్ఐ లచ్చిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవీఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ కందాల స్వప్నా రెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

కట్టంగూర్ : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఎస్ఐ మునుగోడు రవీందర్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువతకు నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ఎస్ఐ ప్రసాద్, ఎంఈవో రవినాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి, విష్ణుకుమార్, మెండె వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

చండూరు/మునుగోడు : చండూరు లోని డాన్‌బోస్కో జూనియర్ కళాశాల, మునుగోడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కబడ్డీ పోటీలను చండూరు సీఐ వెంకటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, మునుగోడు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌సింగ్ ప్రారంభించారు. యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలను ఎస్ఐ శేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ వరలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాడ్గులపల్లి : మండల కేంద్రంలోని సెవెంత్‌డే స్కూల్‌లో మండల స్థాయి కబడ్డీ పోటీలను ఎస్ఐ కృష్ణయ్య ప్రారంభించారు. ఏఎస్ఐ జాఫర్, సిబ్బంది పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. విజేతలకు సీఐ ధనుంజయ్యగౌడ్, ఎస్ఐ రామ్మూర్తి బహుమతులు అందించారు.

నార్కట్‌పల్లి/చిట్యాల : నార్కట్‌పల్లి జడ్పీఉన్నత పాఠశాల, చిట్యాల లయోలా పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను డీఎస్పీ శివరాంరెడ్డి ప్రారంభించారు. సీఐ నాగరాజు, ఎస్ఐలు క్రాంతికుమార్, ఎన్. ధర్మా, హెచ్ఎం రాములు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువతకు నిర్వహించిన కబడ్డీ పోటీలను సీఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ సైదులు ప్రారంభించారు.

నిడమనూరు : మండల కేంద్రంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు ప్రారంభించారు. హాలియా సీఐ జనార్దన్‌గౌడ్, ఎస్ఐలు గోపాల్ రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

చిట్యాలలో క్రీడాకారులతో డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ నాగరాజు

నల్లగొండలో క్రీడాకారులతో వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి

నేరేడుగొమ్ములో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏఎస్పీ మౌనిక

వరిలో తల్లికర్ర ఈనితే రెండోసారి యూరియా వేయాలి

● డీఏఓ శ్రవణ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

నల్లగొండ, ఫిబ్రవరి 6: యాసంగిలో నవంబర్-15 నుంచి డిసెంబర్-20 వరకు మాత్రమే నార్లు పోసుకోవాలని.. అంతకు ముందుగా పోస్తే చలి కారణంగా తల్లి వేరు ఎదుగదని, తర్వాత పోస్తే తల్లి వేరు త్వరగా ఈనుతుందని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. 40 నుంచి 45 రోజుల నారు పోసిన ప్పటికీ అదే సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు చివరగా దమ్ము చేసినప్పుడు డీఏపీ వేసిన తర్వాత యూరియా వేయకపోవటం వల్ల, పొలంలో అధిక భాస్వరం నిల్వలు ఉన్నా, చలి, చౌడు, నీటి ఎద్దడి, పోషకాల లోపం, యాజమాన్యలోపం వల్ల కూడా తల్లి కర్ర ముందుగా ఈనుతుందని తెలిపారు. ఈ సమస్య నుంచి బయట పడేందుకు 20-25 రోజుల నారు మాత్రమే నాటుకోవాలన్నారు. ఒకవేళ తల్లి కర్ర ఈనటం గమనిస్తే రెండో దఫా యూరియా వేయాలని, ఒక వేళ వేయకుంటే మూడో దఫా వేసేటప్పుడు రెండో దఫాకూడా కలిపి వేయాలని సూచించారు. జింక్ లోపం ఉంటే లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి పది రోజుల్లో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. సమావేశంలో శాస్త్రవేత్తలు సీహెచ్ రాజు, వీ శ్రీధర్, రాములమ్మ, ఏఓలు శ్రీనివాస్, కీర్తి పాల్గొన్నారు.

మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలి

● మాదిగ సంఘాల జేఏసీ

అభివాదం చేస్తున్న మాదిగ జేఏసీ ప్రతినిధులు

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 6 : మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాదిగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. 33 లక్షల మందికి పైగా ఉన్న తమకు కేవలం 9శాతం రిజర్వేషన్ కల్పించి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ముందుకు రావడాన్ని స్వాగతించారు. జనాభా నిష్పత్తి ప్రకారం తమకు వాటా కల్పిస్తే సహకరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మాదిగ సంఘాల అధ్యక్షుడు కత్తుల షణ్ముఖకుమార్, పెరిక సింహితారాణి, కరం జయ రాజ్, కత్తుల జగన్, తులసీదాస్, పెరిక అంజయ్య, నరసింహ, స్వామి, చిట్టి, లింగస్వామి, మహేశ్, పరమేశ్, పెద్దులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ తెలంగాణకు తీవ్ర అన్యాయం

సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

రామగిరి, ఫిబ్రవరి 6: ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని మగ్దూమ్ భవనంలో గురువారం నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాల్లో పోటీచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్టీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

● మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న రాములు నాయక్

నల్లగొండ, ఫిబ్రవరి 6: ఎస్టీల జనాభాను బట్టి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ, బంజారా సంఘం నాయకుడు రాములునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మనోరమ హోటల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా రిజర్వేషన్లు కల్పిస్తేనే ఎస్టీలు అన్ని రంగాల్లో ముందుకు పోయే అవకాశం ఉంటుందన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. సమవేశంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్, ఉపాధ్యక్షుడు పాండు నాయక్, నాయకులు భగవాన్ నాయక్, బాబు నాయక్, భాస్కర్ నాయక్, భిక్షపతి నాయక్ పాల్గొన్నారు.

వేతన బకాయిలను చెల్లించాలని కార్మికుల వినతి

అధికారికి వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ కార్మికులు

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 6 : తమకు పెరిగిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు గురువారం స్థానిక మున్సిపాలిటీ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం 2021లో కార్మికులకు వేతనం పెంచిందన్నారు. సదరు పెరిగిన వేతన బకాయిలను చెల్లించలేదని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేశ్, సీహెచ్ వెంకన్న, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల అరెస్టులకు నిరసన

నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏల జేఏసీ నాయకులు

రామగిరి, ఫిబ్రవరి 6: జీఓ 31 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏ వారసులకు ప్రభుత్వం విలేజ్ లెవల్ ఆఫీసర్ నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన వీఆర్‌ఏ జేఏసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాని సంఘం నాయకులు ఖండించారు. వారి అరెస్టును నిరసిస్తూ గురువారం వీఆర్‌ఏ జేఏసీ ఆధ్వర్యంలో నల్లగొండలోని సుభాశ్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాతల కాలం నుంచి గ్రామాల్లో సేవ చేసి వయస్సు పైబడడంతో ఉద్యోగ అవకాశం లేకుండా పోయిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పోలే సత్యనారాయణ, నాయకులు కె.నగేశ్, అంజయ్య, సయ్యద్, సుధాకర్ పాల్గొన్నారు.

పిట్టలగూడెంలో యువకుడి ఆత్మహత్య

గుర్రంపోడు, ఫిబ్రవరి 6: మండలంలోని పిట్టలగూడెం గ్రామానికి చెందిన బైరి పవన్ (18) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం.. బైరి పవన్ డీజే సౌండ్ సిస్టమ్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. గురువారం తెల్లవారు జామున ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి బసవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాకతీయలో ఉద్యోగ మేళా

రామగిరి, ఫిబ్రవరి 6: నల్లగొండలోని కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం హెటిరో కంపెనీ, టాస్క్‌ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు మంచి స్పందన లభించింది. బీఎస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఐటీఐ పూర్తి చేసిన 100 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. వీరికి రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించి 40 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలోనే హెటిరో సంస్థ నుంచి ఆఫర్ లెటర్స్ అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో హెటిరో గ్రూప్ ప్రతినిధి దుర్గాప్రసాద్, టాస్క్ కోఆర్డినేటర్ జి.సుధాకర్ పాల్గొన్నారు.

యువతి ఆదృశ్యం

తిప్పర్తి, ఫిబ్రవరి 6: మండలంలోని గోదోరిగూడెం గ్రామానికి చెందిన వల్లాల సైదులు కూతురు మానస (19) కనిపించడం లేదని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మానస ఇంటి వద్ద ఉంటూ కుట్టు పని చేస్తున్నది. బుధవారం మధ్యాహ్నం తల్లిదండ్రులు పశువుల కొట్టం వద్దకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చి చూడగా మానస ఇంటి వద్ద కనిపించ లేదు. అదే గ్రామానికి చెందిన నిమ్మనగోటి కోటేశ్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ ఆమె తండ్రి సైదులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : డీఈఓ

వేములపల్లి, ఫిబ్రవరి 6: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈఓ భిక్షపతి ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, హాస్టల్‌ను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన వెంట ఎంఈఓ భూక్యా లక్ష్మణ్‌నాయక్, స్కూల్ సిబ్బంది ఉన్నారు.

తాళం వేసిన ఇండ్లల్లో చోరీ

చిట్యాల, ఫిబ్రవరి 6 : చిట్యాలలో గురువారం తాళం వేసిన రెండు ఇండ్లల్లో దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాలలోని సంతోష్‌నగర్‌లో నివాసముంటున్న మిర్యాల గోపాల్ గురువారం ఉదయం సైకిల్ షాపునకు వెళ్లగా అతడి భార్య ఇంటికి తాళం వేసి నల్లగొండకు వెళ్లింది. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో గోపాల్ భోజనానికి ఇంటికి వెళ్తేసరికి తలుపులు తెరిచి ఉండటంతో లోనికి వెళ్లి చూడగా దొంగలు చొరబడి బీరువాలోని రూ.40 వేలను ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పట్టణంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ సమీపంలోని గురిజ ధనమ్మ ఇంట్లో కూడా దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించినప్పటికీ నగదు, బంగారం చోరీకి గురి కాలేదని తెలిసింది.

పదిలో ఉత్తమ మార్కులు సాధించి విద్యార్థికి రూ.50వేలు

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 6 : ఈ విద్యా సంవత్సరంలో దేవరకొండ పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల్లో టాప్ మార్కులు సాధించిన వారికి రూ.50వేల నగదుతో పాటు గోల్డ్ మెడల్ అందించనున్నట్లు చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హనుమంతు వెంకటేశ్‌గౌడ్, హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించినట్లు పేర్కొన్నారు.

మంత్రదండం పుస్తకావిష్కరణ

చిట్యాల, ఫిబ్రవరి 6 : ప్రముఖ రచయిత్రి, ఉపాధ్యాయిని ఉప్పల పద్మ సంపాదకత్వంలో గుండ్రాంపల్లి విద్యార్థులు రచించిన మంత్రదండం కథల సంపుటి పుస్తకాన్ని గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకుడు డాక్టర్ సాదం అయిలయ్య, ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ పఠాన్ ఎఫ్ ఖాన్, పల్లెర్ల సురేందర్, చెలుకూరి మధు, నాగరాజు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

చిట్యాల, ఫిబ్రవరి 6 : బైక్ అదుపుతప్పి రోడ్డు రేలింగ్‌ను ఢీకొనడంతో యువకుడు మృత్యువాత పడిన ఘటన గురువారం తెల్లవారుజామున మండలంలోని వెల్మినేడు వద్ద చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం రాయచూర్ ప్రాంతంలోని యర్గేరా గ్రామానికి చెందిన హినప్ప రాజు (22) విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవటానికి తన స్నేహితుడు మల్లేశ్‌తో కలిసి ఈ నెల 5న బయల్ద